## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



నకిరేకల్: లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జూలై 16 : నియోజకవర్గ పరిధిలోని 72 మందికి మంజూరైన రూ.22,84,500 చెక్కులను నియోజకవర్గకేంద్రంలోని పన్నాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఉంటుందనారు. కార్యక్రమంలో టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు గాజుల సుకన్య, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, నకిరేకంటి ఏసుపాదం, దూదిమెట్ల సత్తయ్య, సుంకరబోయిన నర్సింహ, చుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి : సీపీఐ



మిర్యాలగూడ : మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

మిర్యాలగూడ, జూలై 16 : ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు రుణమాఫీ 2018 డిసెంబర్ 12 నుంచి కటాఫ్ డేట్ నిర్ణయించకుండా ఇప్పటివరకు ఉన్న రుణాలతోపాటు బంగారం తాకట్టు పెట్టి వ్యవసాయానికి తీసుకున్న రుణాలను వెంటనే మాఫీ చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను అమలు చేయాలని, నదీ జలాల సమస్యను పరిష్కరించాలన్నారు సమావేశంలో ఎండీ.సయ్యద్, బంటు వెంకటేశ్వర్లు, లింగానాయక్, యాదగిరి, పిల్లా కనకయ్య, దుర్గమ్మ, శాంతా, షమీ, వెంకన్న, కోటయ్య, ఎర్రబోతు పద్మ, రాజేశ్వరి, రామలింగం, సైదమ్మ, పాల్గొన్నారు.

# రైతు భరోసా ఇవ్వకపోవడం దారుణం

- బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు తులసీరాం నాయక్



కొండమల్లేపల్లి : మాట్లాడుతున్న తులసీరాం నాయక్

కొండమల్లేపల్లి, జూలై 16 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయకుండా వానకాలం గడిచిపోతున్నా రైతు భరోసా ఇవ్వకపోవడం దారుణమని బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు తులసీరాం నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా ఇవ్వకుండా రైతుల అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. ఆసరా పింఛన్ రేవంత్‌రెడ్డి రూ.4 వేలు ఇస్తానని మాట మార్చిందని, ఇప్పుడు పండుటాకుల వద్ద నుంచి పింఛన్ రికవరీ పేరుతో సొమ్మును వెనక్కి లాక్కుంటుందన్నారు. రైతు రెండు లక్షల రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు ఉండాలన్నా నిబంధన సరైనది కాదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోర్ర బీమానాయక్, హరికృష్ణ, వెంకటేశ్, కోటేశ్‌నాయక్, రమేశ్ నాయక్ పాల్గొన్నారు.

## 21న ఆరోగ్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



ఆరోగ్య సదస్సు పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి, సభ్యులు

రామగిరి, జూలై 16: నల్లగొండలోని ఈనెల 21న సిద్ధార్థ యోగా విద్యాలయం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించే 'ఆరోగ్య సదస్సు' పోస్టర్‌ను నల్లగొండలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల అధ్యక్షుడు డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు బొమ్మపాల గిరిబాబు, ముక్కామల నర్సింహ, లోకనబోయిన రమ ణ, ఎండీ. అజీజ్‌షరీఫ్ పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా.. ప్రయాణమెలా ?



పాత ఊరుకు వెళ్లే ప్రధాన రహదారిపై నిలిచిన నీరు

కొండమల్లేపల్లి, జూలై 16 : మండల కేంద్రంలోని పాతఊరుకు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాల్వలను అక్రమించి ఆక్రమ నిర్మాణాలు చేపట్టారు. దాంతో రోడ్డుపై పడ్డ నీరు వెళ్లే దారి లేకపోవడంతో నీళ్లతో నిండిపోయింది. ఈ మార్గం వెళ్లే పాతఊరు ప్రజలు పాదచారులు, వాహనాదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి రోడ్డుపై నీళ్లు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని పాత ఊరు ప్రజలు కోరుతున్నారు.

### ఆర్థిక సాయం

నకిరేకల్, జూలై 16 : మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గీత కార్మికుడు పోగుల నర్సింహాగౌడ్ ఇటీవల మరణించారు. బీజీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు నర్సింహ కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి బచ్చుపల్లి రామలింగారావు, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, మాజీ వార్డు సభ్యులు పెరుమాళ్ల నాగయ్య, నాయకులు పూల శ్రీకాంత్, బొల్లెద్దు అంజయ్యపాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# బాలికా విద్యకు ప్రభుత్వ ప్రాధాన్యం

- ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలూనాయక్
- నేరేడుగొమ్ములో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రారంభం



నేరేడుగొమ్ములో కస్తూర్బా పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(నేరేడుగొమ్ము), జూలై 16 : బాలికల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. నేరేడుగొమ్ము మండల కేంద్రంలో రూ. 3.50 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌తో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బాలికల ఆశ్రమ పాఠశాలకు ప్రహరీ నిర్మాణం, తాగునీటి వసతి కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలూనాయక్ మాట్లాడుతూ ఎంపీ రఘువీర్‌రెడ్డి సహకారంతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆదర్శ మోడల్ పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో కాసేపు మాట్లాడి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. నేరేడుగొమ్ము, తిమ్మాపురం గ్రామాల్లోని ఆంజనేయస్వామి, మొహర్రం వేడుకల్లో పాల్గొని పూజలు జరిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, రాజీవ్ విద్యామిషన్ డీఈ శైలజ, మాజీ ఎంపీపీలు బిక్కునాయక్, గోవిందుయాదవ్, ముత్యాల సర్వయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కమల వెంకటయ్య, నాయకులు కృష్ణయ్య, బస్వారెడ్డి, బైరెడ్డి కొండల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పాపానాయక్, హరికృష్ణ, కొర్ర రాంసింగ్‌నాయక్, యుగేంధర్‌రెడ్డి, గోపాల్‌రావు, ఎంఈఓ సామ్యనాయక్, జాన్‌యాదవ్, వడ్త్యా దేవేందర్‌నాయక్, యూనూస్, మాజీ జడ్పీటీసీ బాలూనాయక్, సుభాశ్, రమేశ్, రమ్మినాయక్ పాల్గొన్నారు.

### ప్రకృతి సంరక్షణకు మొక్కలు నాటాలి

చందంపేట(దేవరకొండ): ప్రకృతిని సంరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలూనాయక్ కోరారు. దేవరకొండ పట్టణంలోని జూనియర్ బాలుర కళాశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రాహత్ అలీ, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, యూనూస్, సైదులు, పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేశ్ గౌడ్, సురేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, జాన్‌యాదవ్, పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

చందంపేట(దేవరకొండ): నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 100 మందికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను దేవరకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే బాలూనాయక్ అందజేశారు. కార్యక్రమంలో సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు జాన్‌యాదవ్, బిక్కునాయక్, దొంతినేని వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్‌భట్ల విద్యార్థినులకు ట్రిపుల్ ఐటీలో సీటు



రాపోలు భవజ్ఞ



వెంపల్లి పల్లవి



పెద్దబోయిన రవి



చిమట మనుశ్రీ

నల్లగొండ రూరల్,జూలై 16: మండలంలోని నర్సింగ్‌భట్ల జడ్పీహెచ్ఎస్‌లో ఇటీవల పదోతరగతి పూర్తి చేసుకున్నా ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్ఎం మారయ్యా తెలిపారు. విద్యార్థినులు రాపోలు భవజ్ఞ (9.8జీపీఏ) ,వెంపల్లి పల్లవి(9.7 జీపీఏ), పెద్దబబోయిన రవి(9.7 జీపీఏ) మంగళవారం అభినందించారు. అలాగే ఎంఈఓ కత్తుల అరుంధతి విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీటు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులను తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాఠశాల అభినందించారు.

- నిడమనూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థి చిమట మనుశ్రీ బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైంది. ఇటీవల విడుదలైన రెండో దశ ఫలితాల్లో ప్రతిభను చాటి సీటును దక్కించుకుంది. మనుశ్రీ ని ప్రిన్సిపాల్ లోగిశెట్టి రంజిత, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఫొటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ



ఫొటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణను అభినందిస్తున్న సంఘం సభ్యులు.

తిరుమలగిరి(సాగర్), జూలై 16: ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పసుపులేటి కృష్ణ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికలో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా గుత్తా మోహన్ రెడ్డి, కోశాధికారిగి మేదరి భాస్కర్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిటీ చైర్మన్ మర్రి ఎలియాస్, రాష్ట్ర గౌరవ సలహాదారులు పున్నా రామకృష్ణ, వేణుమాధవ్, జయరాములు, గుమ్మడవెల్లి శ్రీను, అస్లాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిలా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, విజయలక్ష్మీపాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని ర్యాలీ





నాంపల్లి :ర్యాలీ నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు

నాంపల్లి, జూలై 16: పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు 7 నుంచి18 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా స్పందించి పెండింగ్‌లో ఉన్నా వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిపై కత్తితో దాడి .. కేసు నమోదు

మిర్యాలగూడ, జూలై 16 : పట్టణంలోని తాళ్లగడ్డ కాలనీలో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తిపై అకారణంగా దాడి చేసి కత్తితో పొడిచిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. బాధితుడి తండ్రి గుడిసె వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర్లు కుమారుడు అశోక్, అతడి అల్లుడు రమేశ్ ఇంటి ముందు కూర్చొని మాట్లాడుతుండగా వారి ఇంటి ముందు నివాసం ఉంటున్న చింతకాయల రఘు అకారణంగా దూషించాడు. దీనిపై ప్రశ్నించిన అశోక్, రమేశ్‌లపై చింతకాయల రఘుతోపాటు రాకేశ్, మహేశ్, మల్లేశ్, సైదమ్మ, లక్ష్మమ్మ, ఎల్లమ్మలు సామూహికంగా అశోక్ ఇంటి మీదకు వెళ్లి దాడి చేశారు. ఇంట్లో ఉన్న అశోక్‌ను రోడ్డు మీదకు తీసుకొచ్చి రఘు కత్తితో పొడిచినట్లుగా బాధితుడి తండ్రి తెలిపాడు. అర్ధరాత్రి కత్తితో స్వైర విహారం చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడంతో ఇరుగుపొరుగు వారు 100 నంబర్‌కు కాల్ చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు బాధితుని బంధువులు తెలిపారు. రఘు కుటుంబం ఇంట్లో బెల్ట్ షాపును నడుపుతూ తరుచుగా గొడవలకు పాల్పడుతున్నారని, ఇతడిపై పలు కేసులు కూడా ఉన్నాయని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వన్‌టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడి ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధాకర్ తెలిపారు.

# పీర్ల ఊరేగింపు

చిట్యాల/శాలిగౌరారం, జూలై 16: మొహర్రం వేడుకలను పురస్కరించుకొని చిట్యాల మండల కేంద్రం, మండలంలోని పలు గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. ఆకారం, మాధారం కలాన్, శాలిగౌరారంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈసందర్భంగా పలువురు పీర్లకు నీళ్లారబోసి మొక్కలు చెల్లించుకున్నారు.

### షరతుల్లేకుండా రుణమాఫీ అమలు చేయాలి: సీపీఎం

దామరచర్ల, జూలై 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్ కోరారు. మండలంలోని నర్సాపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీకి ప్రకటించిన నిబంధనలతో రైతులకు న్యాయం జరుగదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రకారం 20 శాతం మంది రైతులకు కూడా న్యాయం జరుగుదన్నారు. పదేండ్లుగా రేషన్‌కార్డులు అందజేయకుండా ఇప్పుడు వాటి ఆధారంగా రుణమాఫీ చేస్తామనడంతో రైతులు తీవ్రం గా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో పాపానాయక్, ఎర్రానాయక్ ,కోటిరెడ్డి, విజయ్, బాలరాజు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని వినతి

మిర్యాలగూడ, జూలై 16 : పట్టణంలోని సాగర్‌రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. పట్టణం ప్రధానంగా గణేశ్‌మార్కెట్, పెద్దబజార్, డాక్టర్స్ కాలనీ, రైతు బజార్, రాఘవ థియేటర్, కుండల బజార్, ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. డాక్టర్స్ కాలనీలో ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై వాహనాలను నిలుపుతుండడంతో ప్రజలు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం కన్వీనర్ చొగొండి మురళీమోహన్, బట్టు కవిత, చిలుకల మురళీయాదవ్, సురేశ్ యాదవ్, కిరణ్, బీరప్ప, కుమార్ పాల్గొన్నారు.

### ముదిరాజ్‌లకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలని వినతి

త్రిపురారం, జూలై 16: ముదిరాజ్‌లకు ప్రభుత్వం ఇచ్చిన అభయహస్తం హామీలను అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ నాయకులు మంగళవారం కార్యాలయంలోతాసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. ముదిరాజ్‌ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రూ.1000కోట్ల నిధులను విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి, ఉపాధ్యక్షుడు రాసికపు హనుమయ్య, మండలాధ్యక్షుడు చందనబోయిన కోటేశ్, నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా డైరెక్టర్ కోట్ల సైదులు, శ్రీనివాస్, రాములు, నరసింహ, శ్రీను పాల్గొన్నారు.

### 24 నుంచి మహిళలకు నిత్య పూజా విధానంపై శిక్షణ

అడవిదేవులపల్లి, జూలై 16: మండలంలోని మహిళలకు ఈనెల 24 నుంచి 28వరకు నిత్యా పూజా విధానంపై మండల కేంద్రంలోని రామ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రామ ఆలయ అర్చక పరిషత్ సభ్యుడు కూరాకుల రవీందర్‌కుమార్ మంగళవారం తెలిపారు. 18-50 ఏండ్ల లోపు గల చదవడం, రాయడం వచ్చిన మహిళలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9581495143, 9441795609 నంబర్లను సంప్రదించాలన్నారు.

### నేడు పెండెం జగదీశ్వర్ పురస్కార సభ

రామగిరి, జూలై 16: ప్రముఖ బాల సాహిత్యవేత్త నిరంతరం ఆ సాహిత్యానికి కృషి చేసిన దివంగత పెండెం జగదీశ్వర్ జాతీయ పురస్కార సభను బుధవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల అల్యూమినీ హాల్‌లో జరిగే కార్యక్రమనికి అధిక సంఖ్యలో సాహితీ ప్రియులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పట్టణ పరిశుభ్రతలో కార్మికుల పాత్ర ఎనలేనిది

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



పారిశుధ్య కార్మికులతో కలిసి అల్పాహారం చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 16 : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. 'నేను నా మిర్యాలగూడ- స్వచ్ఛ మిర్యాలగూడ' కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు మంగళవారం 38వ వార్డు వినోభానగర్‌లో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. కార్యక్రమంలో నాయకులు, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

## మార్లగడ్డ తండాలో వ్యక్తి అదృశ్యం



సభావత్ నరేందర్

నిడమనూరు, జూలై 16 : మండలంలోని మార్లగడ్డ తండాలో ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం... తండాకు చెందిన సభావత్ నరేందర్ (28) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. మూడు నెలల క్రితం త్రిపురారం మండలం డొంక తండా గ్రామానికి చెందిన ధనావత్ నందిని తో బంధువులు వివాహం జరిపించారు. వివాహానంతరం రెండు నెలలుగా దంపతులు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. భార్యాభర్తల మనస్పర్థల కారణంగా నెల రోజుల క్రితం నరేందర్ భార్యతో కలిసి స్వగ్రామం చేరుకుని ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ నెల 13 న ఉదయం సుమారు 10 గంటలకు పని మీద బయటకు వెళ్తొస్తానంటూ చెప్పి స్కూటీపై వెళ్లిన నరేందర్ ఇంటికి తిరిగి రాలేదు. నరేందర్ ఆచూకీ కోసం బంధువులు, సన్నిహితులను ఆరా తీసిన కుటుంబ సభ్యులకు ఆచూకీ లభించకపోవడంతో నరేందర్‌కు పెదనాన్న సభావత్ మంగ్లా పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నిడమనూరు ఎస్ఐ జె.గోపాల్ రావు తెలిపారు.

### టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

మునుగోడు,జూలై 16 : టీఎస్‌యూటీఎఫ్ మునుగోడు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదును సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు ప్రారంభించారు. మునుగోడు, కొంపెల్లి, కొరటికల్, చీకటిమామిడి, మహాత్మజ్యోతిరావు పూలే, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, కొంపెల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్‌నారాయణ, పెరిక నర్సింహ,సోమగోని సతీశ్‌కుమార్, బిక్కమాల రాములు, ఉయ్యాల యాదయ్య, సంజీవయ్య పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా పండుగ



తిరుమలగిరి (సాగర్) : గాత్ తండాలో నీటిని తీసుకెళ్తున్న గిరిజన మహిళలు

తిరుమలగిరి(సాగర్), జూలై 16 : మండలంలోని గాత్‌తండాలో గిరిజనులు సీత్లా పండుగను వైభవంగా జరుపుకుంటారు. పండుగ సందర్భంగా గ్రామ దేవతలకు తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు బోనం సమర్పించారు. గిరిజన మహిళలు గ్రామ దేవతకు బిందెల ద్వారా నీటిని తీసుకెళ్లి అభిషేకం చేసి తమ మొక్కులను చెల్లించుకుంటారు. వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని పూజలు చేశారు. దేవతలకు నైవే ద్యం, మొక్కులను చెల్లించుకొని వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు, పశుపక్ష్యాదులు బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచర్ల మాజీ ఎంపీటీసీ కొర్ర కృష్ణకాంత్, మాజీ సర్పంచ్ కుర్ర సుజాత, బాలాజీ, పూల్సింగ్, బికారి, కోట్య, రంగా, లచ్చిరాం, రాజు, సీతారాం, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రవి, బాలు, స్వామి పాల్గొన్నారు.

### అడవిదేవులపల్లిలో..



అడవిదేవులపల్లి : బంగారుతండాలో పూజల్లో పాల్గొన్న గిరిజనులు

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారుకుంట తండాలో గిరిజనులు మంగళవారం సీత్లా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు గ్రామ

# దోరెపల్లివాసికి ఎంజీయూ డాక్టరేట్



ప్రొఫెసర్‌కు రికార్డును అందజేస్తున్న ఖదీర్

రామగిరి, జూలై 16: కనగల్ మండలం దోరెపల్లికి చెందిన ఎండీ. ఖదీర్‌కు ఎంజీయూ డాక్టరేట్ ప్రకటించింది. యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ దోమల రమేశ్ పర్యవేక్షణలో 'సింథసిస్ క్యారెక్టరేషన్ బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీస్, ఆఫ్ న్యూ 1. 3. 4 ఆక్సా డయాజోల్-2 అమీన్ ఆఫ్ 1, 8 నాప్తరిడి 3 ఫినాక్సి ఫీనైల్ , టాలిల అండ్ స్కిఫ్ బేస్ డెరివేటివ్స్' అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ అందజేశారు. దీంతో ఖదీర్‌కు మిత్రులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

### అలరించిన 'అన్నమాచార్య' సంకీర్తనలు

రామగిరి, జూలై 16 : అన్నమాచార్య సంకీర్తనా ప్రచార సమితి ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన 'అన్నమాచార్య సంకీర్తన' గానం అలరించింది. ప్రముఖ గాయిపపి హేమాముక్తేశ్వర్‌రావు, శ్రీవాణి, శివశ్రీ, రాధికలు అలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. దీనికి వాయిద్య సహకారం కీబోర్డు ఎం. లక్ష్మీనారాయణ, తబలా ఎస్.జయప్రకాశ్, రిథమ్స్ భిక్షం, వ్యాఖ్యతగా డాక్టర్ చింతోజు మల్లికార్జునచారి వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ పురుషోత్తమాచార్యులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధిగా రవిగౌడ్

నల్లగొండ రూరల్, జూలై 16: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా మండలంలోని ఖాజీరామారం గ్రామానికి చెందిన పాలకూరి రవి గౌడ్‌ను నియమిస్తూ ఆ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ బుధవారం హైదరాబాద్‌లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన ఆనంద్ గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that my client P.Dayakar Reddy, R/o. Plot No. 28/A, Vijayapuri Colony, Aware Hospital Road, Saroornagar, Ranga Reddy District, filed O.S.No. 203 of 2008 on the file of Principal Senior Civil Judge, Nalgonda Dist. against Chalamala Veera Reddy & others for specific performance of Agreement of Sale in respect of the agricultural land admeasuring Ac. 02-27 Guntas in Sy.No. 157 and Admeasuring Ac. 2.36 in Sy.No. 74 and Ac. 4.24 in Sy.No. 158 and Ac. 2.21 in Sy.No. 156, Ac. 1.28 in Sy.No. 74, Ac. 2.36 in Sy.No. 157, Ac. 1.31 in Sy.No. 158, Ac.1.11 in Sy.No. 158, Ac. 5.35 in Sy.No. 74, situated at A.P. Lingotam Village, Narketpally Mandal, Nalgonda District and also Ac. 2.21 in Sy.No. 157, Ac. in Sy.No. 156, and Ac. 0.32 in Sy.No. 156, situated at Nemmani Village, Narketpally Mandal of Nalgonda Dist, the total admeasuring Ac. 30.15 are in dispute pending on the file of the Principal Senior Civil Judge, Nalgonda.

My client entered into an agreement of sale with the Defendants in the suit and paid substantial amount towards the Sale consideration. The suit in O.S.No. 203 of 2008 is pending for adjudication. Now my client came to know that the Defendants are trying to dispose the lands. Suppressing the pendency of the Suit. As such the general public are hereby cautioned that if any one deals with the above lands by way of sale, Gift, mortgage, or in any other way, they will be doing so at their own risk, such persons will be impleaded as party to the suit in O.S.No. 203 of 2008 on the file of Principal Senior Civil Judge, Nalgonda. They can contact the advocate before dealing with the said properties.

Sd/- M. LINGA MURTHY,
B. A, L.L.B, Advocate
H.No. 11-8-170/1, Plot No. 8,
Road No. 11, Krantinagar Colony,
Behind Bachpan School, Saroornagar,
Hyderabad-35, Mobile No. 9849082311.